కురుమూర్తిని దర్శించుకున్న గువ్వల

ఆలయం వద్ద మాజీఎమ్మెల్యే గువ్వల, కార్యకర్తలు

అచ్చంపేట టౌన్, నవంబర్ 20 : అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు బుధవారం కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట బీఆర్ఎస్ నాయకులు యూత్ ప్రసిడెంట్ కొర్రవంశీనాయక్, శ్రీ కాంత్, ప్రభాకర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ బదిలీలు జారీ చేయాలి

చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

దోమలపెంట, నవంబర్ 20 : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులను సాధారణ బదిలీ చేయాలని విద్యుత్ ఇంజినీర్లు కోరారు. బుధవారం రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెంట్రల్ పిలుపుమేరకు బ్రాంచ్ సెక్రటరీ మదన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత మంది ఇంజినీర్లతో చీఫ్ఇంజినీర్ సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కోవిడ్ తరువాత జెన్‌కోలో ఎటువంటి సాధారణ బదిలీలు జరగలేదన్నారు. ఉద్యోగులు పలుమార్లు బదిలీల కోసం అభ్యర్థన పెట్టుకున్న యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైన సాధారణ బదిలీలు జారీచేసే విధంగా ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ చంద్రశేఖర్, డీఈ నరేశ్, కోశాధికారి కుమర్‌సాగర్, ఏడీఈ రాము, రవి, రామ్మెహన్, నరేందర్, గురుసాయి, సందీప్, చరణ్, అసోసియోషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తే చర్యలు

- దుందుభీని పరిశీలించిన మైనింగ్ ఏడీ రవీందర్

ఉల్పర వద్ద అధికారులతో కలిసి దుందుభీని పరిశీలిస్తున్న మైనింగ్ ఏడీ రవీందర్

వంగూరు, నవంబర్ 20 : ఎలాంటి అనుమతులు లేకుండా దుందుభీ నదీ నుంచి ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మైనింగ్ ఏడీ రవీందర్ హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు నడుస్తున్నాయని కొందరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని డిండిచింతపల్లి, మిట్టసద గోడు, ఉల్పర గ్రామాల శివారులో వున్న దుందుభీని బుధవారం తాసీల్దార్ మురళీకృష్ణ, ఎస్సై మహేందర్‌తో కలిసి ఏడీ పరిశీలించారు. అనంతరం నివేదికను కలెక్టర్ అందజేస్తామన్నారు.

పరుగుపందెంలో జాతీయస్థాయికి గురుకుల విద్యార్థి ఎంపిక

జాతీయస్థాయి పరుగుపందెం పోటీలకు ఎంపికైన భాను ప్రసాద్

లింగాల, నవంబర్ 20 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన భానుప్రసాద్ అనే విద్యార్థి పరుగుపందెంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. 68వ స్టేట్‌లెవల్ ఎస్‌జీఎఫ్ అండర్-17లో విభాగంలో హన్మకొండలో జరుగుతున్న 400 పరుగుపందెంలో రెండో స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడంపై పీఈటీ నారాయణ అభినందించారు.

వారోత్సవాలు ముగింపు

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బల్మూరు, నవంబర్ 20 : మండలంలోని కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వారోత్సవాలను క్లాస్ మేట్ ఆధ్వర్యంలో ఘనంగా ముగింపు వేడుకలను నిర్వహించారు. బుధవారం చిత్రలేఖనము, మిల్కా సింగ్ జన్మదిన సందర్భంగా పరుగుందెం పోటీలను నిర్వహించారు. క్లబ్‌ద్వారా గోదల్, తుమ్మెన్‌పేట, బల్మూరు ఉన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు విష్ణుమూర్తి, గజేంద్ర శ్రీనివాస్, క్లబ్‌సభ్యులు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, ప్రసాద్, గణేశ్, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, అరుణ, కవిత, రామోజీ, సుందరయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మహిళలు ఆర్థికకాభివృద్ధి చెందాలి

- పెరటికోళ్ల పెంపకాలను పరిశీలించిన కలెక్టర్ సంతోష్

పెద్దకొత్తపల్లి : సాతాపూర్‌లో పెరటికోళ్ల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 20 : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధనదిశగా కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. బుధవారం మండలంలోని పెద్దముద్దునూర్, తెలకపల్లి మండలంలోని వట్టిపల్లిలో మహిళాసంఘం ఘనల ఆధ్వర్యంలో ఇందిరామహిళా శక్తి పథకం శ్రీనిధి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది పెంచుకున్న పెరటికోళ్ల ఫామ్‌లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. మొదటగా పెద్దముద్దునూరుకు చెందిన సింధు శ్రీనిధి ద్వారా రూ.2లక్షల93 వేలతో రుణం పొంది శ్రీరామ మిల్క్ పార్లర్ ఏర్పాటు చేయగా, అదేగ్రామానికి చెందిన జ్యోతి రూ.1లక్ష50వేలతో సారిసిరి హార్డ్‌వేర్ షాప్, రోజారాణి రూ.1లక్షా50 వేలతో రవి ఫొటో షాప్‌ను కలెక్టర్ సందర్శించారు. అదేవిధంగా తెలకపల్లి మండలం వట్టిపల్లిలో లలిత శ్రీనిధి ద్వారా రూ.2లక్ష50 వేలతో శివాయ రిక్షా రాజశ్రీ కోళ్ళ పెంపకం, కింకు బోర్ ద్వారా కోడి తయారీ విధానాన్ని పరిశీలించారు. తెలకపల్లిలోని విజయ లేడీస్‌టైలర్స్, డ్రైక్లీనింగ్, రోలింగ్ సెంటర్, 3 లక్షల 50 వేలతో మానవత కమ్యూనికేషన్, హనుమాన్ వైస్సీ సెంటర్‌ను 3 లక్షలతో ఏర్పాటు చేయగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట శ్రీనిధి అదనపు పీడీ లక్ష్మీనారాయణ, డీపీఎంలు వెంకటేష్, సుధాకర్, నర్సింహులు, అరుణాదేవి, ఏపీఎంలు నిరంజన్, సంతోష్, సీసీ నర్సింహా, నిరంజన్ పాల్గొన్నారు.

ఇందిరా మహిళాశక్తి లక్ష్యం చేరుకోవాలి

ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీనిధి అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లను కలెక్టర్ ఆదేశించారు. మహిళల్ని కోటీశ్వరుల్ని చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతినెలా టార్గెట్ నిర్ణయించి ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 10,960 స్వయంసహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, జిల్లాలో వ్యక్తిగత ఇందిరా మహిళాశక్తి యూనిట్ల లక్ష్యం రుణం రూ.435.06 కోట్లు కాగా, ఇప్పటిదాకా 2958 సహాయక సంఘాల సభ్యులకు యూనిట్స్ గ్రౌండింగ్ అయ్యాయని, రూ.238.46 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేసు, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, శ్రీనిధి అదనపుపీడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 20 : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధన దిశగా కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని సాతాపూర్‌లో లక్ష్మి రూ.2లక్ష91వేలను ఇందిరా మహిళ శక్తి పథకం శ్రీనిధి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది ఏర్పాటు చేసిన సాయిశ్రీ కోడిపిల్లల పెంపక కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్‌వెంట శ్రీనిధి అదనపు పీడీ లక్ష్మినారాయణ, డీపీఎం అరుణాదేవి, డీఆర్డీఏ శ్రీనిధి అధికారులు పాల్గొన్నారు.

బర్రెలషెడ్ వద్ద చోరీకి విఫలయత్నం

తిమ్మాజిపేట, నవంబర్ 20 : మండలంలోని గుమ్మకొండ సమీపంలో బర్రెల షెడ్ వద్ద మంగళవారం రాత్రి చోరీకి విఫలయత్నం జరిగింది. షెడ్ యజమాని మహబూబ్ తెలిపిన వివరాల మేరకు.. అర్ధరాత్రి షెడ్ వద్దకు వచ్చిన ఇద్దరు అగంతకులు షెడ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, హార్డ్ డిస్క్‌ను తీసివేసినట్లు తెలిపారు. అయితే ఈ అలికిడికి మేల్కొన్న అతని సోదరుడు దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించగా, వారు పారిపోతుండగా, ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గతయేడు ఇదే షెడ్‌లో దొంగలు రెండు గేదెలను ఎత్తుకు పోయినట్లు తెలిపారు. ఇందులో ఇటీవల ఒకటి దేవరకద్ర సంతలో దొరికింది.

మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

కల్వకుర్తి రూరల్, నవంబర్ 20 : కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన చిత్తారి చంద్రయ్య(60) ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌కు చెందిన చంద్రయ్య భార్య గత ఆరునెలల క్రితం మృతి చెందడంతో మనస్తాపానికి గురై బుధవారం మధ్యాహ్నం ఇంట్లో డీజిల్ ఒంటిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన స్థానికులు అతడిని కల్వకుర్తి దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. చంద్రయ్య అన్న కొడుకు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఆవు మృతి

తాడూరు, నవంబర్ 20 : మండలంలోని సిర్సవడ గ్రామంలో ఆవు నీళ్లు తాగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు శివయ్య బావి దగ్గరకు వెళ్లి ఆవు మృతి చెందడతో ఆవేదనకు గురయ్యాడు. దాదాపు రూ.60వేల విలువ చేసే పాలిచ్చే ఆవు మృతి చెందడంతో బాధితుడు తీవ్ర ఆందోళనకు గురైనట్లు గ్రామస్తుల సహకారంతో ఆవును బావిలో నుంచి బయటకు తీశారు.

కళాశాలకు కంప్యూటర్లు వితరణ

పెద్దకొత్తపల్లి, నవంబర్ 20 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బుధవారం రత్న గిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ కంప్యూటర్లను అందజేశారు. రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థలల్లో టెక్నికల్ విద్య బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లోని విద్యాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

నిత్యాన్నదానానికి విరాళం అందజేస్తున్న భక్తులు

అచ్చంపేట రూరల్, నవంబర్ 20 : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని భక్తులు శ్రీశైల ఉత్తరముఖ ద్వారంగా బాసిల్లుతున్న ఉమా మహేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని దీపాలను వెలిగించి పూజలు చేశారు.

ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం విజయవాడకు చెందిన రామకృష్ణారావు, విజయలక్ష్మి తమవంతుగా నిత్యాన్నదానానికి రూ.10వేల విరాళం అందించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పవన్, దశరథం, సైదులు, వినోద్ కుమార్ అర్చకులు వీరయ్యశాస్త్రి సిబ్బంది సతీష్, కవిందర్, రామకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కేంద్ర వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 20 : కేంద్రప్రభుత్వం రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రలోని సీఐటీయూ ప్రధాన కార్యాలయంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్రంలోని బీజేపీ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని నవంబర్ 25 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. 26న మండలకేంద్రాల్లో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, చిన్నపిల్లలపై హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్, జిల్లాస హాయ కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ జిల్లా నాయకులు డి.ఈశ్వర్, జి.అశోక్, దశరథ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు ఆటల పోటీలు

అచ్చంపేట టౌన్, నవంబర్ 20 : డిసెంబర్3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాకేంద్రంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా జిల్లాఅధ్యక్షుడు రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉదయం 9 గంటలకు కార్యక్రమానికి హాజరై ఆటల పోటీలను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో పరుగుందెం, షాట్‌పుట్, చదరంగం, క్యారెమ్స్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దివ్యాంగులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు అంజన్న బ్రహ్మోత్సవాలపై సమీక్ష

అమ్రాబాద్, నవంబర్ 20 : పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు, సౌకర్యాలపై వివిధశాఖల అధికారులతో నేడు సమీక్ష సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రంగాచారి, ఆలయ చైర్మన్ రాములునాయక్ బుధవారం తెలిపారు. వచ్చేనెల డిసెంబర్ 11వ తేదీ నుంచి 15వతేదీ వరకు జరిగే హనుమాన్ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనుకు ప్రతి భక్తరూ సమావేశానికి హాజరుకావాలని పాలక మండలి కోరుతున్నట్లు వారు తెలిపారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు చేపట్టిన వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా పోటీల్లో ప్రతిభచూపిన ప్రభుత్వ పాఠశాల, సీఎన్ఆర్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీపీవో రామ్మోహన్‌రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, వనపట్ల సుబ్బయ్య, వక్తగా దివాకర్‌రావు, సుబ్బయ్య పాల్గొన్నారు. జిల్లాలోని జిలా నోడేగం, మహబూబ్‌నగర్ లైబ్రేరియన్ భీమ్లానాయక్, లైబ్రేరియన్ భాను, సిబ్బంది తాజొద్దీన్, పవన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన కొనసాగిస్తాం

పెద్ద రైతులు ఉన్న మరో మార్గం నుంచి జాతీయ రహదారిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సై గురుస్వామికి వినతిని అందజేస్తున్న భూనిర్వాసితులు

తాడూరు, నవంబర్ 20 : కల్వకుర్తి నుంచి నంద్యాల వెళ్లే 167కే నూతన జాతీయ రహదారికి సంబంధించిన భూనిర్వాసితులు తమ ఆందోళనను కొనసాగిస్తూనే ఉంటామని బైపాస్ రోడ్డు దళిత నిర్వాసిత రైతులు అంటున్నారు. బుధవారం ఎస్సై గురుస్వామి కి భూనిర్వాసితులందరూ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని లేని యెడల అలైన్ మెంట్ మార్చి

రోడ్డును కమ్మేసిన పిచ్చిమొక్కలు

బాజీపూర్ రోడ్డుపైకి పిచ్చిమొక్కలు, చెట్లు

తిమ్మాజిపేట, నవంబర్ 20 : మండలంలోని బాజీపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు రెండు వైపుల పిచ్చిమొక్కలు, గడ్డి, ముళ్ల చెట్లు పెరిగి, రోడ్డును ఆక్రమించుకుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామానికి బిజినేపల్లి మండలం వట్టెం గ్రామం నుంచి బీటీ రోడ్డు ఉన్నది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు రెండుదిక్కుల పిచ్చిమొక్కలు పెరిగి ఆక్రమించడం, రోడ్డు గుండా మలుపులు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. దీంతోపాటు ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చే క్రమంలో పక్కకు జరగాలంటే అక్కడ గుంతలు కనిపించడం లేదన వారు తెలిపారు. బుధవారం స్కూల్ బస్సు, ట్రాక్టర్ ప్రమాదం కూడ దీని కారణంగా జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో లక్ష్మిదేవి స్పందిస్తూ ఈ విషయం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డికి వివరించామని, వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓజేటీ సెంటర్లలో విద్యార్థుల శిక్షణను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ రామిరెడ్డి

ఓజేటీ సెంటర్లను సందర్శించిన ప్రిన్సిపల్

కల్వకుర్తి, నవంబర్ 20 : కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఆన్ జాబ్ ట్రైనింగ్ సెంటర్లను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి సందర్శించారు. విద్యార్థులు క్రమశిక్షణతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ వేణయ్య, అధ్యాపకులు రమకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీకాంత్, సదానందం, విద్యార్థులు సయ్యద్ ఖలీం, ప్రభుకుమార్, ఉమామహేశ్వర్, హేమంత్‌రెడ్డి, ముజాహిద్ జానీబాబా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

చంద్రకల్‌లో బొడ్రాయిని పునఃప్రతిష్ఠించిన వేద పండితులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 20 : మండలంలోని చంద్రకల్‌లో బుధవారం బొడ్రాయి పునఃప్రతిష్ఠ పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. రోడ్డు విస్తరణలో బొడ్రాయి తీసివేయడంతో హెల్త్ కేంద్ర సమీపంలో వేద పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య బొడ్రాయిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేశ్‌రెడ్డి, బాలనర్సింహ, వరదరాజులు,ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

కల్వకుర్తి రూరల్, నవంబర్ 20 : మండలంలోని తోటపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం బాలోత్సవంలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్ఎం విష్ణుమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో పీడీ పురన్‌చంద్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మట్టి నమూనాలపై అవగాహన

మట్టి నమూనాలపై అవగాహన కల్పిస్తున్న శోభారాణి

వెల్దండ, నవంబర్ 20 : మండలంలోని గుండాలలో ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలలో మట్టి నమూనాలపై మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టినమూనాలు ఎలా తీయాలి, వాటిని ఎలా పరీక్ష చేయాలి, పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలకు ఎంత మోతాదులో ఏ రకమైన ఎరువులు వాడాలి, ఏ రకమైన పంటలు వేయాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి శోభారాణి, ఏఈవో సురేష్‌గౌడ్, ప్రిన్సిపల్ ప్రదీప్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో

బిజినేపల్లి, నవంబర్ 20 : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మంగనూర్‌లో బుధవారం స్థానిక పారిశుధ్య కార్మికులను ఎంపీడీవో ఖతాలప్ప ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం వలనే గ్రామస్తులు ఆరోగ్యవంతంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో పర్వతాలు, ఆర్ఐ బాలరాజు, ఖతాల్, కార్మికులు ఉన్నారు.

నల్లమల కవికి తెలంగాణ రత్న అవార్డు

రవిప్రకాశ్

బల్మూరు, నవంబర్ 20 : మండలంలోని మైలారం చెందిన హర్మల్ రవి ప్రకాశ్‌కు శ్రీశ్రీ కళాపీఠిక ద్వారా తెలంగాణరత్న అవార్డు ఐఎస్‌వో గుర్తింపు పొందడంతో బుధవారం గ్రామస్తులు, స్నేహితులు తదితరులు హర్షవ్యక్తం చేశారు. ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా బాల్యంపై కవితపోటీలను నిర్వహించారు. ఆయన కవితను గుర్తించి ఆయనకు ప్రశంసా పత్రం తోపాటు ఐఎస్‌వో సంస్థ ద్వారా ఆయన గుర్తించడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మోహన్‌లాల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

అచ్చంపేట రూరల్, నవంబర్ 20 : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన టీఎంయూ రాష్ట్రనాయకులు మోహన్‌లాల్ కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో మోహన్‌లాల్ ఇంటికి వెళ్లి భార్య, కుమారులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట గిరిజనసేవ సంఘం నాయకులు మాజీజెడ్పీటీసీ మంత్రి యానాయక్, తారాసింగ్, బాలా జింగ్ ఉన్నారు.

ఘనంగా పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 20 : పట్టణంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో బుధవారం శ్రీశైల మల్లి ఖార్జునస్వామి పుస్తకాన్ని మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం ఆవిష్కరించారు. ఆలయంలో పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటీ శ్రీశైలం ఆధ్వర్యంలో పుస్తక రచయిత బాలనాగయ్య పుస్తకాన్ని రచించడంపై చైర్మన్ ఎడ్మసత్యం అభినందించారు. కార్యక్రమ